# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

## జిల్లా కలెక్టర్ రాహుల్




మెదక్ జనవరి 23 ప్రజా కలం ప్రతినిధి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని జాబితాలో పేర్లు రాకుంటే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు అన్నారు. గురువారం రేగోడ్ మండలంలోని సిందోల్ గ్రామంలో జరిగిన గ్రామ సభలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి అర్హులందరికీ పథకాలు చేరాలని రాజకీయాలకతీతంగా ఎంపికలు చేయాలని సూచించడంతో క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ఏదైనా కారణంతో అర్హత ఉండి జాబితాలో పేర్లు రాకపోతే గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవాలని పరిశీలించి నమోదు చేస్తామని తెలిపారు. రైతు భరోసా పథకంలో సాగుకు యోగ్యం కానీ భూములను తొలగించామని సాగు భూములకే రైతు భరోసా వర్తింప చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు మూడు మూడు భాగాలుగా జాబితాలు తయారు చేశామని అన్నారు. మొదటి విడతలో ఇండ్ల స్థలాలు ఉండి అర్హత ఉన్న వారికి రెండో జాబితాలో ఇండ్ల స్థలాలు లేని వారిని గుర్తించడం జరిగిందని అన్నారు . ఆత్మీయ భరోసా పథకానికి ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కూలీలకు భూమి లేని వారిని గుర్తించడం జరిగిందని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం గృహాలకు ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్, రెండు లక్షల లోపు రుణాలు అమలు చేయడం జరిగిందని అన్నారు. రెండు లక్షల పైన ఉన్న రుణాలను విడుదలవారీగా మాఫీ అవుతాయని కలెక్టర్ గుర్తు చేశారు. అనంతరం మరుపల్లి ప్రభుత్వ పాఠశాలను పరిశీలించి నూతన భవనంలోకి మార్చాలంటూ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నరేష్, పిసిసి సభ్యులు మున్నూరు కిషన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డిసెంబర్ రావు, అగ్రికల్చర్ ఆఫీసర్ జావిద్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణలో అప్లికేషన్స్ తో కాలయాపనా చేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం

### అరకొర మాఫీతో రైతులకు పెరిగిన రుణబాధలు

### వెంకట్రావుపేట్ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఎంగాలి నరేందర్



సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జనవరి 23.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 13 నెలలకు వస్తున్న ఇంకా అప్లికేషన్స్ తీసుకుంటూ కాలయాపన చేస్తుందని పార్టీ యూత్ అధ్యక్షులు ఎంగిలి నరేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పరిపాలన పడకేసిందని, అప్లికేషన్స్ స్వీకరిస్తూ కాలం గడుస్తుంది అని అన్నారు. 6 గ్యారంటీలు, ఆటే పోయినవి, రైతులకు సంపూర్ణ రుణమాఫీ జడేలేదు అని. రైతు ఏడ్చిన రాజ్యం. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం మంచిది కాదంటారు. ఆ సత్యాన్ని ఎరిగిన కేసీఆర్.

రైతు సంక్షేమమే లక్ష్యంగా పదేండ్లు రాష్ట్రాన్ని పాలించారు. దేశమే తెలంగాణ వైపు చూసేలా వ్యవసాయాన్ని పండుగ చేశారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో అంతా తలకిందులైంది. సగటున రోజుకో రైతు తనువు చాలిస్తున్నాడు. రుణమాఫీ అరకొరగా కావడంతోపాటు ప్రభుత్వం నుంచి పెట్టుబడి సాయమూ అందడం లేదు. సాగునీటి ఇక్కట్లూ తోడవడంతో దిగుబడి పడిపోయింది. అప్పుల పాలై రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. అని ఇకనైనా ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ప్రజల పక్షాన పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### 15 వ వార్డులో దరఖాస్తుల స్వీకరణ

### గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి



గజ్వేల్:23 జనవరి 2025 ( ప్రజా కలం

15 వ వార్డ్ ఇంచార్జ్ జంగం రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన వార్డు సభ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను అమలు చేస్తూ ప్రజాపాలన కొన్ని సాధిస్తున్నామని ఎన్నికలు ఇచ్చిన హామీ ప్రకారం మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం 500 కు గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు రెండు లక్షల రుణమాఫీ రైతు భరోసా అర్హులైన ప్రతివారికి రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు పథకాలు అమలు చేస్తున్నామని వారు తెలిపారు గజ్వేల్ నియోజకవర్గం కొంతమంది టిఆర్ఎస్ నేతలు తమ ఉనికిని కాపాడుకోవడం కోసం కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని సంక్షేమ పథకాల అమలుతో ప్రభుత్వం పై వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకపోతున్నారని వారు ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్, సర్దార్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఊడెం శ్రీనివాసరెడ్డి, గాడిపల్లి శ్రీనివాస్,వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# ముంపు గ్రామాలకు ఉపాధి హామీ అమలు చేయాలి

### - కొండపాక మండలాధికారులకు దరఖాస్తు ఇచ్చిన సింగారం గ్రామస్తులు

గజ్వేల్: 23 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

మల్లన్న సాగర్ ముంపు గ్రామాలలో ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని గజ్వేల్ లోని అర్ అండ్ అర్ కాలనీ లోని సింగారం గ్రామస్తులు కొండపాక మండల అధికారులను కోరారు. గురువారం సింగారం గ్రామంలో జరిగిన గ్రామసభలో కొండపాక ఎంపీ ఓ మల్లిఖార్జున్ రెడ్డి రేషన్ కార్డులు ఇతర పథకాల అమలకు ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పునరావాసం కల్పించిన తర్వాత తమ గ్రామంలో ఉపాధి హామీ పనులు జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మల్లన్న సాగర్ లో తమ భూములు ముంపుకు గురికాగా, చిన్న, సన్నకారు రైతులు, రైతు కూలీలు ఉపాధి కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. తమ గ్రామంలో ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసి ప్రభుత్వం అందిస్తున్న ఆత్మీయ భరోసాను అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాములు, గ్రామ నాయకులు సత్యనారాయణ, గూడూరి రాజు, కరుణాల స్వామి తదితరులు అధికారులకు ప్రజల బాధలను వివరించారు. ఈ కార్యక్రమంలో కొండపాక



టెక్నికల్ అసిస్టెంట్ నాగరాజు, సింగారం పంచాయతీ కార్యదర్శి మమత, ప్రత్యేక అధికారి మాధవి, ఆర్ ఐ సత్యనారాయణ, ఏ ఈ ఓ శ్రీహరి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి ప్రోత్సహాం ఢిల్లీ దాక నడిపించింది

### జాతీయ యూత్ పెస్ట్ లో మండల యువకుడు
### ప్రధాని, కేంద్ర మంత్రులతో ముఖాముఖి
### తెలంగాణ రాష్టం తరపున వికసిత్ భారత్ కి ఎంపిక
### గాజులపల్లి యువకుడి ఘనత
### మండల యువకునికి అభినందనల వెల్లువ






సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జనవరి 23.

తన బాల్యంలోనే తండ్రిని కోల్పోయాడు, తండ్రి మరణించిన అనంతరం తన తల్లి బీజన్ బీ సహకారంతో విద్యను అభ్యసించాడు. మరో వైపు మేనమామ చాంద్ పాషా ప్రోత్సహంతో తన విద్యాభ్యాసం పూర్తి చేసాడు. ఇంతింతై వటుడింతయై అన్నట్టు ఒక్కో మెట్టు ఎదుగుతూ గాజులపల్లి నుండి దేశ రాజధాని ఢిల్లీ దాక అలుపెరుగని ప్రయాణం చేసాడు. తెలంగాణ రాష్టానికి ప్రాతినిధ్యం వహించి దేశ ప్రధాని, కేంద్ర మంత్రులతో సమావేశం అయ్యే అవకాశం పొందాడు. అంతటి ఘనత సాధించిన దౌల్తాబాద్ మండలం గాజులపల్లి గ్రామానికి చెందిన యువకుడు షాదుల్ గురించి ప్రత్యేక కథనం.

షాదుల్ విద్యాభ్యాసం ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు గ్రామం గాజులపల్లి ప్రాథమిక పాఠశాలలో పూర్తిచేసాడు. అనంతరం ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రాథమిక ఉన్నత పాఠశాల, దొమ్మటలో పూర్తి చేసాడు. అనంతరం యస్ ఆర్ ఆర్ జూనియర్ కళాశాల సిద్దిపేటలో ఇంటర్ పూర్తి చేసాడు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సిద్దిపేటలో బియస్సి పూర్తి చేసాడు. తరువాత సర్ధార్ పటేల్ కళాశాల సికింద్రాబాద్ లో ఎంయస్సి ఆర్గానిక్ కెమిస్ట్రీ పూర్తి చేసాడు. గాజులపల్లి గ్రామానికి చెందిన పోతుగంటి చంద్రశేఖర్ రెడ్డి షాదుల్ విద్యకు, తన హాస్టల్, తన కోచింగ్, తన ఉన్నత చదువులకు, చిన్నటి నుండి ఆర్థిక సాయం అందించారు. జాతీయ స్థాయి దాక వెళ్ళడానికి ఆర్థిక సహకారం అందించాడు.

షాదుల్ ప్రస్థానం

- 2014లో నేషనల్ యూత్ డే స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మిరుదొడ్డి మండలంలో నిర్వహించిన ఉపన్యాసా పోటీలో మొదటి బహుమతి పొందాడు.
- 2015లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి యువతరంగంలో రాష్టస్థాయికి ఎంపికయ్యడు.
- 2016లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లహరి మ్యాగ్జిన్ లో "యువత మేలుకో" అనే ఆర్టికల్ రాసి, యువకులకు ఆదర్శనంగా నిలిచాడు.
- 2017లో నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపికై అప్పటి గవర్నర్ నర్సింహన్ ముందు ఉపన్యాసం ఇచ్చాడు.
- 2018లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల తరుపున యువతరంగం కార్యక్రమానికి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యడు.
- 2018లో రామకృష్ణ మఠం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఉపన్యాస పోటీలో గెలుపొంది. నగదు పురస్కారం అందుకున్నాడు.

2019లో అజిమ్ ప్రేమ్ జి యూనివర్సిటీలో ఎంఏ డెవలప్మెంట్ లో సీటు సంపాదించించాడు. కాని తన కుటుంబ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో తిరిగి ఇంటికి వచ్చాడు.

చిన్ననాటి నుండి మంచి వాక్చాతుర్యంతో పలు సభలలో, ఎ వక్తగా పేరు తెచ్చుకున్నాడు.

ఇప్పుడు తనకు తెలుగు భాష పట్ల ఉన్న ప్రేమతో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ఎంఏ తెలుగు చేస్తున్నాడు.

షాదుల్ పదవ తరగతిలో తన గురువు, కవి నార్లపురం రాములు నుండి "మొలదారం లేని మొగోడు" అనే బిరుదు పొందాడు. ఆ బిరుదే ఈ రోజు తనకు తెలుగు భాషపై మక్కువ పెంచిందని చెబుతాడు షాదుల్. భూ మండలాన్ని బుగులు పెట్టించిన కరోనా మహమ్మారి పై వ్యాసాలు, కవితలు రాసి ప్రజలను ధైర్యపరిచాడు. 2024 నవంబర్ నెలలో గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ – 2025 కార్యక్రమం ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అభివృద్ధి చెందుతున్నా భారతదేశంలో యువత నైపుణ్యతాను వెలికి తీయడం.

స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని మన భారతదేశంలో వికసిత్ భారత్ కార్యక్రమం మొదటి స్థాయి క్విజ్ పోటీలో 30 లక్షల మంది పాల్గొనగా, అందులో నుండి రెండవ స్టేజి వ్యాసరచనకకు 2లక్షల మంది ఎంపికయ్యారు. అనంతరం మూడవ స్టేజి పిపిటీ ప్రెసెంటేషన్ లో 9వేల మంది ఎంపికయ్యారు. అనంతరం నాలుగోవ స్టేజి సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ లో సెంట్రల్ మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ నిర్వహించి భారతదేశం మొత్తంలో పది అంశలపై 500 మందిని ఎంపిక చేశారు. "యువత సాధికారత" అనే అంశంలో తెలంగాణ రాష్టం తరుపున మహమ్మద్ షాదుల్ ఎంపికై తెలంగాణ రాష్టానికి ప్రాతినిధ్యం వహించాడు.

జాతీయ స్థాయి యంగ్ లీడర్స్ డైలాగ్స్ కు ఎంపికైన సందర్భంగా మహమ్మద్ షాదుల్ ని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ రాజ్ భవన్ కు పిలిసి అభినందించారు.

నేషనల్ యూత్ ఫెస్టివల్ 2025 న్యూ ఢిల్లీలో జనవరి 10 నుండి 12 వరకు భారత్ మండపం వేదిక జరిగింది. ఈ వికిసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ లో షాదుల్ తన ఆలోచన NEP నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీలకు సంబందంగా విద్యాపథకాలు ప్రవేశపెట్టాలి "హమ్ పడే దేశ్ బడే" అనే మాదిరిగా పథకాలు ఏర్పాటు చేస్తే గ్రామీణ పేద, మధ్యతరగతి బడి బయట ఉన్న పిల్లలకి బడిలో భావితరాల భవిష్యత్తు ఉందానే మార్గం తెలుస్తుందని తన అన్వేషణ మార్గాన్ని ఢిల్లీలో ప్రధాని మోడీ, కేంద్ర యువజన సర్వీసులు & స్పోర్ట్స్ మంత్రి శ్రీ మనసుఖ్ మండవీయా ముందు తన అన్వేషణ మార్గాన్ని తెలిపాడు.

మారుమూల గ్రామం గాజులపల్లి నుండి ఢిల్లీ వరకు వెళ్ళి ఆధునిక భారతదేశ అభివృద్ధిలో తన ఆలోచన వ్యక్తపరిచినందుకు వారి గ్రామ ప్రజలు మహమ్మద్ షాదుల్ కు సన్మానం చేసి హర్షం వ్యక్తం చేశారు.

చాల సంతోషంగా ఉంది: షాదుల్

నేషనల్ యూత్ ఫెస్టివల్ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోడీ, ఇస్రో చైర్మన్ డా.వి. నారాయానాన్, మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రా, కేంద్ర మంత్రివర్యులు మనసుఖ్ మండవ్య, కిషన్ రెడ్డిలతో సమావేశాల్లో పాల్గొనడం మరువలేని అనుభూతి నింపింది. వారి సందేశాలు నన్ను చాలా ఉత్తేజపరిచాయి. భవిష్యత్తులో మంచి స్థాయిలో స్థిరపడి మా అమ్మ మామ కష్టానికి ప్రతిఫలం అందిస్తాను.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి పరాక్రమ్ దివస్

గజ్వేల్:23 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

నెహ్రూ యువకేంద్ర సహకారంతో సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కే జి బి వి హై స్కూల్ గజ్వేల్ లో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి పరాక్రమ్ దివస్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సేవా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు జాతీయ యువజన అవార్డు గ్రహీత సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ల శివకుమార్ తో కలిసి నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ యొక్క ధైర్యం, సంకల్పం మరియు దేశభక్తి యొక్క వారసత్వాన్ని గౌరవిస్తుందని ప్రతి సంవత్సరం జనవరి 23న జరుపుకుంటారని, ఇది భారత జాతీయ సైన్యానికి అతని నాయకత్వం మరియు చర్యకు అతని స్ఫూర్తిదాయకమైన పిలుపుపై ??దృష్టి సారించి భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో అతని పాత్రను




ఉన్నతిని చేస్తుందని.

భవిష్యత్ తరాలకు ఆయన విలువలను పాటించేలా ఈ రోజు స్ఫూర్తినిస్తుందని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వివిధ క్రీడలలో జాతీయ స్థాయి లో ఆడిన క్రీడాకారులకు ఉపన్యాస వ్యాసరచన పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ అనురాధ ఉపాధ్యాయులు సంస్థ ప్రతినిధులు నాగరాజు గౌడ్, బాలకృష్ణ, కుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

### - మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

### - గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్ సి రాజమౌళి

గజ్వేల్:23 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, గజ్వేల్– ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్ సి రాజమౌళి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సి.సంతోష్ లు అన్నారు. గురువారం గజ్వేల్ ఐఓసీ గ్రౌండ్ లో నెహ్రూ యువకేంద్ర సహకారంతో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్లాక్ లెవల్ క్రీడా పోటీలు మరియు సిద్దిపేట జిల్లా స్థాయి సీనియర్ మెన్ విభాగం, బాలుర, బాలికల సెలక్షన్స్ ను ప్రారంభించారు. కార్యక్రమం ప్రారంభించే ముందు స్వాతంత్ర్య సమర వీరులలో అగ్రగణ్యుడు ఆజాద్ హింద్ ఫౌజ్ దళపతి నేతాజీ శుభాష్ చంద్రబోస్ జయంతి పరాక్రమ దివస్ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళిలర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని



చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. ఇందులో జిల్లా స్థాయి సీనియర్ మెన్ విభాగంలో 16 మంది బాలుర బాలికలలో విభాగంలో 18 మంది చొప్పున సెలక్షన్స్ అయ్యారని, వీరు రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ కు వెళ్లే వరకు క్యాంప్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా కబ్బడి ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ల శివకుమార్, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింహులు, కౌన్సిలర్ శీర్ల శ్యామల మల్లేశం యాదవ్, ప్రో కబడ్డీ ప్లేయర్ గంగాధర్ మల్లేశం, నాగరాజు గౌడ్, కబడ్డీ శిక్షకులు కబడ్డీ క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.